## PRE-FINAL EXAMINATIONS – 2024-25

### First Language – TELUGU - Principles of valuation

**Class: X Teacher Name:**

---

**విభాగం I**

**I. అవగాహన – ప్రతిస్పందన (32 మా)**

**1. ఈ క్రింది పరిచిత పద్యాలలో ఒకదానిని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 8 మా**

అ). పై మాటలు కౌశికుడు ధర్మవ్యాధునితో అన్నాడు.

ఆ). ధర్మవ్యాధునితో స్నేహం కలగడం కౌశికుని యొక్క అదృష్టం.

ఇ). కౌశికుని మనసు సంతోషంతో నిండింది.

ఈ). ఒక అర్థవంతమైన ప్రశ్న రాసినందుకు రెండు మార్కులు ఇవ్వవలెను

(లేదా)

అ). రాజు దగ్గర ఉండే అనుచరులు మూడు రకాలు.

ఆ). ఎల్లప్పడూ రాజు మేలును మాత్రమే కోరే అనుచరులు హితులు.

ఇ). ఎప్పడు రాజు మేలు కోరని అనుచరులు ఆహితులు

ఈ). ఒక అర్థవంతమైన ప్రశ్న రాసినందుకు రెండు మార్కులు ఇవ్వవలెను

**2. క్రింది పరిచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి 8 మా**

అ). కొందరు మంచి వక్త కావాలనే ఉబలాటంతో గొప్ప వక్తల్ని అనుకరిస్తారు.

ఆ). ఎవరిని అనుకరిస్తున్నారో ప్రేక్షకులకు తెలిసిపోతుంది

ఇ). గులాబీ పువ్వు అనిపించే కాగితపు పువ్వులు సుగంధాన్ని నింపలేము.

ఈ). ఒక అర్థవంతమైన ప్రశ్న రాసినందుకు రెండు మార్కులు ఇవ్వవలెను.

**3). రామాయణం నుండి ఇచ్చిన క్రింది సంఘటనలను ఏఏ కాండలకు చెందినవో వాక్య రూపంలో రాయండి**

**8 మా**

అ). కిష్కింద కాండ

ఆ). అయోధ్యకాండ

ఇ). బాలకాండ

ఈ). సుందరకాండ

**4). క్రింది అపరిచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి 8 మా**

అ). జీవితంలో విజయం సాధించడం సులభం కాదు.

ఆ). ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే అడ్డంకులను, ఓటములను అధిగమించాలి.

ఇ). మిక్కీ మౌస్ సృష్టికర్త వాల్ట్ డిస్నీ

ఈ). ఒక అర్థవంతమైన ప్రశ్న రాసినందుకు రెండు మార్కులు ఇవ్వవలెను.

**విభాగం — II**

**వ్యక్తీకరణ - సృజనాత్మకత (36 మార్కులు)**

**క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి .3×4 = 12మా**

**5). ప్రకృతి సందేశం పాఠ్యభాగ కవి వై.సీ.వీ. రెడ్డి గురించి రాయండి.**

- ప్రకృతి సందేశం పాఠ్యాంశ కవి యమ్మనూరు చిన్న వెంకటరెడ్డి. ఈయనను వైసీపీ రెడ్డి అని పిలుస్తారు
- ఈయన వైయస్సార్ కడప జిల్లాలోని బోనాల గ్రామంలో జన్మించారు.
- వీరి తల్లిదండ్రులు లక్ష్మమ్మ, కొండారెడ్డిలు.
- ఈయన తొలకరి చినుకులు, మేనక, రంభ, సింధూర రేఖ, వైజయంతి, పారిజాతం మొదలైన కావ్యాలు రచించారు.
- గట్టి గింజలు అనే కథా సంపుటి రాశారు.
- ఈయన అభ్యుదయ కవిగా రచయితగా పేరు పొందారు .
- ప్రస్తుత పాఠ్యాంశం వీరు రాసిన ‘‘సమగ్ర సాహిత్యం’ నుండి స్వీకరించబడింది.

**6). నాటకం ప్రక్రియ గురించి రాయండి.**

- దశవిధరూపకాల్లో నాటకం ఉత్తమమైనదని సాహితీ విమర్శకుల అభిప్రాయం.
- నటులచే ప్రదర్శించబడేదే నాటకం. "కావ్యేషు నాటకం రమ్యం" అన్నారు అలంకారికులు.
- నాటకం అనేది సమాహార కళ.
- ఇతర సాహిత్య ప్రక్రియల లక్షణాలు నాటకంలో ఉండడం వల్ల నాటక ప్రక్రియ అగ్రస్థానం పొందింది.
- నాటకంలో సహజంగా నాలుగు నుండి పది అంకాలు ఉంటాయి.
- నాటకంలో సంభాషణలకి, నటనకి, నటుల హావభావ ప్రదర్శనలకు అవకాశం ఉంటుంది.
- దీనిలో రసపోషణ ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా ఉంటుంది.

7). భరతుడు పాత్ర స్వభావం రాయండి.

- భరతుడు  దశరధుడు కైకల కుమారుడు.
- గొప్ప వినయశీలి. సోదర ప్రేమ కలవాడు.
- రాముని విషయంలో తన తల్లి అయిన కైకను తప్పు పట్టిన నిస్వార్థపరుడు.
- శ్రీరాముడిని  రాజ్యాధికారాన్ని చేపట్టవలసిందిగా  ప్రాధేయపడ్డాడు.
- రాముని పాదుకలకు పట్టాభిషేకం చేసి రాజ్యపాలన చేసిన త్యాగశీలి.
- పద్నాలుగేళ్ళు రామునివలె వనవాసనియమాలు పాటిస్తూ  నారచీరలు కట్టుకుని జీవించిన నిస్వార్థపరుడు.
- రాజ్యాన్ని గడ్డిపోచలా భావించి సోదర ప్రేమను లోకానికి చాటిచెప్పిన ఆదర్శవంతుడు.

## విభాగం II

**క్రింది ప్రశ్నలకు ఎనిమిది నుండి పది వాక్యాలలో సమాధానాలు రాయండి        3 × 8 = 24 మా**

8). జలియన్ వాలాబాగ్ దురంతాన్ని సవివరంగా తెలపండి.

- భారత స్వాతంత్రోద్యమ చరిత్రలో జలియన్ వాలాబాగ్ అత్యంత దురదృష్టకరమైన సంఘటన.
- బ్రిటిష్ అధికారి జనరల్ డయ్యర్ వేలాది మంది భారతీయుల ప్రాణాలు తీసిన ఈ విషాద ఘటనను డాక్టర్ ఉమర్ అలీషా తన "జల్యనువాలాబాగు" కావ్యంలో అద్భుతంగా వర్ణించారు.
- పంజాబ్ రాష్ట్రంలో అమృత్ సర్ ఉన్న ఒక ఉద్యానవనమే  జలియన్ వాలాబాగ్.
- 1919 ఏప్రిల్ 13న పంజాబీలు జరుపుకునే వైశాఖి పండుగ  చూసేందుకు వేలాది మంది ప్రజలు జలియన్ వాలాబాగ్ బహిరంగ సభకు వచ్చారు.
- దీనితో కోపగించిన బ్రిటిష్ అధికారి జనరల్ డయర్ నిరాయుదులైన ప్రజలపై తన సైనికులతో విచక్షణారహితంగా కాల్పులు జరిపారు.
- ప్రజలకు తప్పించుకునే అవకాశం లేదు. ఎంతో మంది  భారతీయులు తమ ప్రాణాలు కోల్పోయారు.
- వేలాదిమంది  గాయపడ్డారు. మరణించిన వాళ్ళ రక్తం ఏరులై పారింది
- స్వాతంత్ర ఉద్యమ చరిత్రలోనే ఇది ఒక విషాద దినంగా చీకటి రోజుగా మిగిలిపోయింది.
- ఈ ఘటన భారతదేశము అంతటా భారతీయులలో కోపావేశాలు రగిలించింది.

- ఈ ఘటన భారతీయుల మనసుల్లో ఎప్పటికీ చెరగని మచ్చగా మిగిలిపోయింది. భారతీయుల్లో స్వాతంత్ర ఉద్యమకాంక్షను రగిలించింది.

(లేదా)

**యుద్ధాలను నివారించడానికి, శాంతిని నెలకొల్పడానికి ఏం చేయాలి?**

యుద్ధాలు మానవాళికి అనాదిగా పెనుముప్పుగా ఉంటున్నాయి .ప్రజలను అశాంతికి గురిచేస్తున్నాయి కోట్లాది . .అలాంటి యుద్ధాలను నివారించి శాంతిని నెలకొల్పడానికి చేయాల్సిన కొన్ని పనులు

- ప్రజలందరికీ సహనం, కరుణ, సోదర భావం, నిస్వార్థ జీవనం వంటి మానవతా విలువలను బోధించాలి.
- విభిన్న సంస్కృతులు, మతాలు, ఆచారాల పట్ల అవగాహన కల్పించాలి.
- పరమత సహనాన్ని అలవర్చుకునేలా చేయాలి.
- యుద్ధాల వలన కలిగే దుష్ప్రభావాలను తెలియజేయాలి.
- పేదరికం, అసమానత, అవినీతి వంటి సామాజిక సమస్యలను పరిష్కరించి యుద్ధాలకు కారణం అయ్యే విషయాలను తగ్గించాలి.
- యుద్ధాలకు వ్యతిరేకంగా ప్రజలలో చైతన్యం కలిగించాలి.
- ప్రపంచ దేశాలన్నీ ఒకదానితో ఒకటి సహకరించుకుంటూ సమగ్రమైన అభివృద్ధికి మార్గం వేసుకోవాలి.
- దేశాల మధ్య విభేదాలను పరిష్కరించి శాంతి ఒప్పందాలను చేసుకోవాలి.
- ఇతర దేశాల అంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోకూడదు.
- అభివృద్ధి చెందిన దేశాలు ఆయుధాల వ్యాపారాన్ని విడిచిపెట్టాలి. అణ్వాయుధాలను నిరోధించాలి.
- దేశాల మధ్య సమన్వయం కోసం ఏర్పాటు చేసుకున్న ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థల ఆశయాలను అన్ని దేశాలు పాటించాలి.
- శాంతి దూతలు చూపిన మార్గాలను అనుసరించాలి.
- శాంతియుత జీవన విధానాలను విస్తృతంగా ప్రచారం చేయాలి.

**9. రామాయణ ప్రాశస్త్యాన్ని గురించి రాయండి.**

- రామాయణం మానవ జీవితాన్ని సంస్కరించగల మహాకావ్యం.
- రామాయణం మానవ హృదయాలను నుంచి ఎప్పటికీ చెరగని కథ.
- రామాయణంలో అమ్మానాన్నల అనురాగం, పుత్రుల అభిమానం ఉంది.

- రామాయణంలో అన్నదమ్ముల అనుబంధం ,భార్యాభర్తల సంబంధం కలదు. స్నేహ ఫలం , ధర్మబలం, వినయంతో బతకడం వివేకంతో ఎదగడం జీవ కారుణ్య భావన  కలదు.
- రామాయణాన్ని చదవడమంటే జీవితాన్ని చదవడమే.
- రామాయణం అనేది పారాయణ గ్రంథం మాత్రమే కాదు. ఆచరణ ప్రధాన గ్రంథం కూడా.
- రామాయణం ఉత్తమ ధర్మాలను ఆచరిస్తే మనిషి  మనీషిగా ఎలా ఎదుగుతాడో నేర్పుతుంది.
- రామాయణం చిన్న చిన్న పాత్రల ద్వారా ఎంతో గొప్ప సందేశాన్ని అందిస్తుంది.
- ప్రపంచ సాహిత్యంలోనే ఆదికావ్యం రామాయణం .
- గొప్ప సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా  ముందు తరాల వారికి మహోన్నతమైన  సందేశాన్ని అందించే రచన రామాయణం.
- రాముడు వంటి ఆదర్శమూర్తి రామాయణం వంటి ఆదర్శ కావ్యం "నభూతో నభవిష్యతి!".
- రామాయణం ప్రపంచ సాహిత్యంలోనే ఆదికావ్యం. ఇది భారతీయులకు ఒక ఆచరణీయ గ్రంథం.

(లేదా)

**శ్రీరామ సుగ్రీవుల మైత్రి ఎలా ఏర్పడిందో రాయండి ?**

- వాలి సుగ్రీవులు అన్నదమ్ములు.
- అన్న అయిన వాలి సుగ్రీవుని భార్యను అపహరించి సుగ్రీవుడిని చంపడానికి చూస్తాడు.
- సుగ్రీవుడు వాలికి భయపడి ఋష్యమూక  పర్వతం మీద హనుమంతునితో నివసిస్తూ ఉంటాడు.
- సీతను వెతుకుతూ వచ్చిన రామలక్ష్మణులను చూసి భయపడతాడు.
- హనుమంతుని రామలక్ష్మణుల వద్దకు పంపి మైత్రికి ప్రయత్నిస్తాడు.
- హనుమంతుడు నేర్పుతో మాట్లాడి, రామలక్ష్మణులను సుగ్రీవుని వద్దకు తీసుకొని వస్తాడు.
- సుగ్రీవుడు వాలిని గురించి చెప్పి తనకు సాయం చేయమని అడుగుతాడు.
- అగ్నిసాక్షిగా  శ్రీరాముడు సుగ్రీవుడు స్నేహితులవుతారు. సీతన వెతకడంలో సహాయం చేస్తానని చెబుతాడు సుగ్రీవుడు.
- ఆకాశంలో ఒక రాక్షసుడు ఒక స్త్రీని ఆకాశంలో బలవంతంగా తీసుకోవడం చూశానని ఆమె ఒక ఆభరణాల మూట జార విడిచిందని చెబుతాడు. వాటిని తెచ్చి శ్రీరామ లక్ష్మణులకు చూపిస్తాడు.
- శ్రీరాముడు వాలిని చంపి సుగ్రీవుడిని కిష్కిందకు  రాజును చేస్తాడు. ఇలా శ్రీరామ సుగ్రీవుల మైత్రి ఏర్పడింది.

**10). మీ పాఠశాలలో నిర్వహించే పద్యాల పోటీలో విద్యార్థులందరూ పాల్గొనాలని కోరుతూ ఒక ప్రకటన రాయండి.**

**పద్యాల పోటీ**

పాఠశాల విద్యార్థులారా!

మన పాఠశాలలో పద్యాల పోటీ నిర్వహించడం జరుగుతోంది. ఈ పోటీలో తప్పకుండా మీరందరూ పాల్గొనాలని హృదయపూర్వకంగా కోరుతున్నాము.

పోటీ వివరాలు

తేదీ :- XXXX

**సమయము:-** ఉదయం 11 గంటలకు

**స్థలము:-** మన పాఠశాల ప్రాంగణం లోనే

**అంశము:-** విద్యార్థులకు తెలిసిన శతకం నుండి ఏదైనా ఒక పద్యాన్ని రాగయుక్తంగా భావయుక్తంగా చెప్పాలి.

**పోటీ నియమాలు:-** పోటీలో పాల్గొనే ప్రతివారు ఒక పద్యం చెప్పాలి.

పద్యం స్వయంగా రచించినది లేదా ఇతరుల రచన అయినా పర్వాలేదు.

**పద్యం చెప్పే సమయం:-** ఐదు నిమిషాలకు మించకూడదు.

పోటీలో పాల్గొనే వారికి పాఠశాల నుండి ప్రత్యేక బహుమతి ఉంటుంది.

దీనిలో రెండు విభాగాలు ఉంటాయి.

**మొదటి విభాగం:** 6, 7, 8 తరగతులు. వీరు వేమన శతకం, సుమతి శతకం, తెలుగు బాల శతకం

**రెండవ విభాగం:** 9, 10 తరగతులు. వీరు కాళహస్తీశ్వర శతకం, సుభాషిత రత్నావళి, దాశరథి శతకం, భాస్కర శతకం, సొంతంగా రాసిన పద్యం

మీలో ఉన్న ప్రతిభను ఈ పోటీలో ప్రదర్శించి ఈ పోటీని విజయవంతం చేయాలని కోరుకుంటున్నాము.

ధన్యవాదాలు

ఇట్లు

పాఠశాల తెలుగు శాఖ

(లేదా)

**కష్టాలకు కృంగిపోకుండా ధైర్యంగా మెలగాలని ఆశిస్తూ మీ మిత్రుడికి లేఖ రాయండి.**

శంకవరప్పాడు,

తేది : 10-02-2025.

ప్రియమైన మిత్రుడు రవికి,

నేను క్షేమంగా ఉన్నాను. నీవు క్షేమంగా అని భావిస్తున్నాను. ఇటీవల మా తెలుగు మాస్టారు బతుకు గంప పాఠ్యాంశాన్ని చెప్పారు. ఆ పాఠంలో ఎల్లమ్మ అనే మహిళా తన భర్తకు యాక్సిడెంట్ అయి ఇబ్బందులు పడుతున్నప్పడు తన కష్టానికి క్రుంగిపోకుండా ధైర్యంగా మెలిగిన విషయాన్ని తెలిపారు. అయితే ఆమెను చూసి కష్టాల్లో ఉన్నప్పడు కుంగిపోకుండా ధైర్యంగా ఉండాలని విషయం నాకు తెలిసింది.ఇంకా మా మాస్టారు కష్టాలైనా సుఖాలైన మానవులకే వస్తాయి. కనుక ''ధైర్యే సాహసే లక్ష్మీ'' అని పెద్దలు చెప్పిన విధంగా మనం ధైర్యంగా జీవించాలని తెలిపారు.

కాసే చెట్టుకే రాళ్ల దెబ్బలు అన్నట్లు మానవుడికే బాధలు వస్తాయి. వాటిని తట్టుకొని ధైర్యంగా నిలబడే వాడే నిజమైన మనిషి. అందువల్ల మానవులు కష్టాలకు కృంగిపోకూడదు. సుఖాలకు పొంగిపోకూడదు. కష్టం వచ్చినప్పడు ధైర్యంగా నిలబడినవారే నిజమైన మనిషిగా కీర్తిని పొందుతారు అని తెలిపారు. చిన్నతనం నుంచే ధైర్యంగా జీవించాలని మాస్టారు మాకు తెలిపారు. ఇంకా కష్టాలను ఎదిరించటానికి ధైర్యం చాలా అవసరమని కూడా తెలిపారు.

నీవు కూడా ఈ విషయాలను గురించి పూర్తిగా తెలుసుకుని నీకు తెలిసిన విషయాలను మరలా ఉత్తరం రాయి. .

ఇంతే సంగతులు

ఇట్లు

మీ ప్రియమిత్రుడు

రాఘవ

<u>చిరునామా</u>

వల్లెంరవి కుమార్ .

తండ్రి రమణారావు,

పొట్లపాడు,

కురిచేడు మండలం,

ప్రకాశం జిల్లా .

**విభాగం – III**

**క్రింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.**

11). ముక్త పదగ్రస్థాలంకారం

12. చంపకమాల

13. అ). విత్తనం

ఆ). ఇ). చీకటి

14 అ). ఉత్తరం, లేఖ

ఆ). అ). శరీరం, దేహం

15. అ). గర్వము

ఆ). ఈ). తిరం

16). అ). గుణము = స్వభావం, వింటినారి, అల్లెత్రాడు

ఆ). ఆ). ధనం, కారణం

17). అ). అమృతం = మరణాన్ని పొందింపనిది (సుధ)

ఆ). మంతనము చేయువాడు (సచివుడు)

18). చేయి తిరిగిన

19). శ్రీరామరక్ష:- ఎల్లప్పుడూ కాపాడేది, అందరిని రక్షించేది అని చెప్పే సందర్భంలో ఈ జాతీయాన్ని వాడు.

20). దీపము+ లు

21). పరధనాపేక్ష

22). ఆ). ఉత్వ సంధి

23). పరుల యొక్క సొమ్ము

24). ఇ). ద్విగు సమాసం

25). ఆ). ఇంటికి రమ్మని అతనిని తీసుకొని వెళ్ళాడు.

26). రచయిత బొమ్మలు వేయలేదు.

27). ఈ). తినక

28). ఆమె పాపకు చేయూతనిచ్చి, పాపని చక్కగా పెంచింది.

29). ఇ). వారి చేత పిల్లవాడు కాపాడబడ్డాడు.

30). సామర్థ్యార్థక వాక్యం

31). ఆ). సందేహార్థక వాక్యం

32). ప్రశ్నార్థక వాక్యం

33). సి).ఆశ్చర్యార్థక వాక్యం

★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★